# మోడల్ పేపర్

## సర్వ శిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - I (2014-2015)

## 8వ తరగతి - తెలుగు

విద్యార్థిపేరు : ........................................................................ సమయం : 2.30 గం.

రోలు నెం. : ........................................................................ మార్కులు : 100

| విద్యా ప్రమాణాలు | వినడం ఆలోచించి మాట్లాడడం | ధారాళంగా చదవడం అర్థం చేసుకోవడం | స్వీయరచన | సృజనాత్మకత | పద జాలం | ప్రశంస | భాషాం శాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | మౌఖికం | I అ,ఆ,ఇ | II అ,ఆ | III 1,2,3 | IV- ఎ అ,ఆ,ఇ,ఈ,ఉ | మౌఖికం | IV- బి అ,ఆ,ఇ,ఈ,ఉ | |
| కేటాయించిన మార్కులు | 05 | 20 | 30 | 20 | 10 | 05 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

### మౌఖిక పరీక్ష - 10 మార్కులు

**సూచన : మౌఖిక పరీక్ష 10 మార్కులకు నిర్వహించాలి. వీటిలో 'వినడం - మాట్లాడం' సామర్థ్యానికి 05 మార్కులకు, ప్రశంస సామర్థ్యాన్ని 05 మార్కులకు పరీక్ష నిర్వహించి, మార్కులు నమోదు చేయాలి.**

### రాత పరీక్ష - 90 మార్కులు

**I. ధారాళంగా చదవడం - అర్థం చేసుకోవడం. 20 మార్కులు**

**అ) కింది పద్యాన్ని చదవండి. బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి. 5 × 2 = 10**

వితతోల్కాశనిపుంజ యొక్కో యనఁగా విన్వీధి విక్షిప్త ప
క్షపతి వాతాహతి దూలి, తూల శకలాకారంబు లై వారిద
ప్రతతుల్ సాల్పడి నల్గడం జెదరఁగాఁ బాఱెన్ మనోవేగుఁడై
పతగ్రేంద్రుం డమృతాంతికంబునకుఁదత్పాలుర్ భయం బందఁగన్.

1. మనో వేగంతో బయలుదేరినది. ( )

అ) పక్షిరాజు ఆ) సర్పరాజు ఇ) మృగరాజు

2. గరుత్మంతుని రెక్కల వేగానికి దూది పింజలై చెదిరిపోయినవి. ( )

అ) చెట్ల సమూహం ఆ) మేఘముల సమూహం ఇ) పర్వత సమూహం

3. పై పద్యములో "చెదిరిపోయిన" అనే అర్థానిచ్చె పదం. ( )

అ) విక్షిప్త ఆ) విస్ఫీధి ఇ) శకలాకారంబు

4. "వితతోల్కాశుని పుంజ మొక్క యనఁగా" – ఈ పాదానికి సరియైన అర్థాన్ని గుర్తించండి. ( )

అ) నిప్పుకణాలతో కూడిన తోక చుక్కలాగా ఆ) మెరుపు తీగలతో కూడిన తోక చుక్కలాగా

ఇ) మేఘ గర్జనతో కూడిన తోక చుక్కలాగా

5. ఈ పద్యం ఏ పాఠంలోనిది. కవి ఎవరు? ( )

అ) దుందుభి – గంగాపురం హనుమచ్ఛర్మ ఆ) అమ్మకోసం – నన్నయ

ఇ) నీతిపరమళాలు– మారద వెంకయ్య

**ఆ) కింది పేరాను చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 1 = 5**

ఇల్లంటే ఇటుకలు, ఇసుకు, సిమెంటు, రాళ్ళతో కట్టిన నాలుగు గోడల నిర్మాణమో. ఓ పూరిగుడిసో, ఓ భవనమో కాదు. ఇల్లంటే మన భావోద్వేగాలన్నింటిని పంచుకునే అనుబంధాల వేదిక. ఇంట్లో అమ్మా, నాన్న, అక్కా చెల్లెళ్ళు. అన్నా తమ్ముళ్ళు తాతయ్య, నానమ్మ లతో కూడినదే కుటుంబం. ఇది సుఖ సంతోషాల వాకిలి. ఆనందాల లోగిలి. ప్రేమానురాగాల పల్లకి. తల్లిదండ్రులు పిల్లలు కలిసి ఉండే ఒక అందమైన ఆత్మీయ బంధం. కాలాలు మారినా ఏళ్ళు గడిచినా భారతదేశంలో ఇప్పటికీ కుటుంబ వ్యవస్థ నిలిచి ఉంది. విశ్వసనీయత, సమగ్రత, ఏకత అనే మూలస్తంభాల మీద మన కుటుంబ వ్యవస్థ ఆధారపడి ఉందది. "అందరి సుఖంలో నా సుఖం ఉంది వారి కోసమే మన జీవితం" అనే త్యాగభావన భారతీయ కుటుంబానికి ప్రాతిపదిక.

1) 'ఇల్లు' అనే పదానికి సరియైన నిర్వచనాన్ని రాయండి.

జ. ........................................................................................................................

2) 'కుటంబము' అనగా నేమి?

జ. ........................................................................................................................

3) మీ కుటుంబంలో ఎవరెవరుంటారు? వారి పేర్లను రాయండి.

జ. ........................................................................................................................

4) కుటుంబ వ్యవస్థ దేనిమీద ఆధారపడి ఉంది. దీనికి ప్రాతిపదిక ఏది?

జ. ........................................................................................................................

5) ఈ పేరాకు శీర్షికను పెట్టండి.

జ. ........................................................................................................................

**ఇ) కింది పేరాను చదివి, ఏవైనా ఐదు ప్రశ్నలు తయారు చేయండి. 5 × 1 = 5**

'ఇంటి విద్యుత్'కు క్రమంగా ఆదరణ పెరుగుతోంది. ఇంటి పైకప్పులను సౌర విద్యుత్ ఉత్పత్తి వాహకాలుగా ఉపయోగించుకోవడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. భవిష్యత్‌లో నిర్మించే భవనాలకు వీటిని తప్పనిసరి చేసే

ఆలోచన జరుగుతోంది. ఇంటిపై కప్పు (రూఫ్‌టాఫ్) సౌర విద్యుత్‌క ప్రోత్సాహమిచ్చే 'నెట్‌మీటింగ్' పద్ధతికి గత ఏడాది మార్చిలోనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ పద్ధతిని ఎంచుకునే వారికి ఇందుకు అయ్యే ఖర్చులో 50 శాతం వరకూ రాయితీ సౌకర్యం ఉంటుందని గత ఏడాది అక్టోబరులో మరో ఉత్తర్వు జారీ అయింది.

1వ ప్రశ్న : ..........................................................................................................

2వ ప్రశ్న : ..........................................................................................................

3వ ప్రశ్న : ..........................................................................................................

4వ ప్రశ్న : ..........................................................................................................

5వ ప్రశ్న : ..........................................................................................................

**II. స్వీయరచన** **30 మార్కులు**

**అ) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏవైనా <u>రెండిటికి</u> సమాధానాలు రాయండి.** **(2×10=20) మార్కులు**

1. 'దుందుభి' పాఠ్యభాగంలో మీకు నచ్చిన అంశాన్ని వివరిస్తూ రాయండి.
2. 'అమ్మకోసం' పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.
3. మీ పరిసరాలలో ఉన్న "కష్టజీవుల" జీవన విధానాన్ని గురించి రాయండి.

1.జ. ..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2.జ. ..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

**ఆ) కింది లఘు ప్రశ్నలలో ఏవైనా <u>ఐదింటికి</u> సమాధానాలు రాయండి.** **5×2=10**

1. ప్రస్తుతం ప్రజలు గ్రామాల నుండి పట్టణాలకు 'వలస పోవడానికి' గల కారణాలు రాయండి.

జ. ..........................................................................................................

...................................................................................................................

2. 'గరుడునిలో' నీకు వచ్చిన విషయం రాసి, అది ఎందుకు నచ్చిందో రాయండి

జ. ...................................................................................................................

...................................................................................................................

3. దేశానికి కుటుంబ వ్యవస్థ వెన్నెముక అనడానికి ఏవైనా రెండు కారణాలు రాయండి.

జ. ...................................................................................................................

...................................................................................................................

4. వాక్కు మనిషికి నిజమైన అలంకారమని ఎలా చెప్పగలవు?

జ. ...................................................................................................................

...................................................................................................................

5. 'ప్రతిజ్ఞ' పాఠ్యభాగ రచయిత గురించి నాలుగు వాక్యాలు రాయండి.

జ. ...................................................................................................................

...................................................................................................................

6. మీ ప్రాంతంలో ఉన్న నది / ఏరు / చెరువు గురించి నాలుగు వాక్యాలు రాయండి.

జ. ...................................................................................................................

...................................................................................................................

**III. సృజనాత్మకత** **20 మార్కులు**

**అ) కింది ప్రశ్నలలో ఏవైనా <u>రెండింటికి</u> సమాధానలు రాయండి.** **2×10=20**

1. "మన సంస్కృతి" పాఠం ఆధారంగా ప్రజల వేషధారణ, ఇండ్ల నిర్మాణం పండించే పంపటలు, పండుగలను వివరిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

2. 'నీతి <u>పరిమిళాలు</u>' పాఠంలోని ఏదైనా ఒక పద్యం ఆధారంగా నీతి కథను రాయండి.

3. 'ఇల్లు – ఆనందాల హరివిల్లు' అనే పాఠం ద్వారా కుటుంబమంటే ఎలా ఉండాలో తెలుసుకున్నారు కదా! కాని నేడు ఎంతో మంది వృద్ధులను, వృద్ధాశ్రమాల్లో చేరుస్తున్నారు. ఇది సరికాదని ప్రజలందరికి తెలియజేస్తూ ఒక "కరపత్రం" తయారు చేయండి.

1.జ. ...................................................................................................................

...................................................................................................................

...................................................................................................................

...................................................................................................................

..............................................................................................................

..............................................................................................................

2.జ. ..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

**IV. (ఎ) పదజాలం** **10 మార్కులు**

**(అ) కింది పదాలకు <u>అర్థాలు</u> రాసి, సొంత వాక్యాలు రాయండి.** **2 × 1 = 2**

1. వల్మీకం = ......................... , ..........................................................................

2. అంబుధి = ......................... , ..........................................................................

**(ఆ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి <u>సమానార్థక</u> పదాలు గుర్తించి, రాయండి.** **2×1=2**

1. <u>నీరు</u> అన్ని ప్రాణులకు అవసరం. జలమును వృథా చేయకుండా, ఆ ఉదకాన్ని ఆదా చేయాలి.

జ. ..............................................................................................................

2. <u>జనని</u> మనకు జన్మనిచ్చును. తల్లి లేకపోతే మనం లేము. అందుకే అమ్మ దైవంతో సమానం.

జ. ..............................................................................................................

**(ఇ) కింది వాక్యాలలోని ప్రకృతి, వికృతి పదాలను గుర్తించి, రాయండి.** **2×1=2**

1. మాతృభాషపై, పట్టున్నవారు ఏ బాషనైనా సులభంగా నేర్చుకోగలరు.

జ. ................................................... , ...................................................

2. అడవిలో అగ్ని చెలరేగింది. ఆ అగ్గికి చాలా చెట్టు కాలిపోయాయి.

జ. ................................................... , ...................................................

**(ఈ) కింది పదాలకు, వ్యతిరేకార్థం రాసి, రెండు పదాలను ఒకే వాక్యంలో ఉపయోగించి సొంత వాక్యం రాయండి.**

**2×1=2**

1. కీర్తి × ............................ = ..........................................................................

2. ధర్మం × ............................ = ..........................................................................

**(ఉ)** **కింది వాక్యాలలో గీత గీసిన పదాకలకు, నానార్థాలు రాయండి.** **2×1=2**

1. నాటికాలంలో కళ్యాణం నాలుగు రోజులు జరిగేది.

జ. ..........................................................................................................

2. 'కరి' తన తొండముతో బరువును మోయగలదు.

జ. ..........................................................................................................

**IV.** **(బి) భాషాంశాలు.** **10 మార్కులు**

**(అ)** **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.** **2 × 1 = 2**

1. విద్యార్థి = ........................... + ........................... =

2. గ్రామీణులందరికి = ........................... + ........................... =

**(ఆ)** **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసం పేర్లు రాయండి.** **2 × 1 = 2**

1. వేష భాషలు = .................................... , ....................................

2. ముగ్గురు దేవతలు = .................................... , ....................................

**(ఇ)** **కింది పదాలకు వ్యుత్పత్త్యర్థాలు రాయండి.** **2 × 1 = 2**

1. అనిమిషులు = ..........................................................................

2. ఉర్వి = ..........................................................................

**(ఈ)** **కింది 'విభక్తులను' అర్థవంతంగా జతపరచండి.** **2 × 1 = 2**

1. ప్రథమావిభక్తి ( ) అ) కి, కు, యొక్క, లో, లోపల

2. ద్వితీయావిభక్తి ( ) ఆ) చేత, చే, తోడ, తో

3. తృతీయావిభక్తి ( ) ఇ) డు, ము, వు

4. షష్ఠీవిభక్తి ( ) ఈ) ని, ను, ల కూర్చి, గురించి

**ఉ)** **కింది వాక్యాలను ఒకే వాక్యంగా మార్చి రాయండి.** **2 × 1 = 2**

1. గీత బజారుకు వెళ్ళింది.
గీత కూరగాయలు కొన్నది

జ. ..........................................................................................................

2. కందుకూరి రచనలు చేశాడు.
కందుకూరి సంఘసంస్కరణ చేశాడు.

జ. ..........................................................................................................